# Report on Women Empower Cell Activities

# GTRM GDC YERRAGUNTLA

The WEC Committee:1.Chairman-Dr.D.Ramakrishna Reddy

Principal of GTRM Govt College Yerraguntla.

2.WEC Co-Ordinator -Smt S.Lalitha, Lecturer in Mathematics.

3.WEC Member-Kum Mehar Jahan,Lecturer in Commerce.

The WEC members met in the Mana TV Room .It has been resolved to conduct the following

Interaction meeting

Women Equality day

Rally Against Women Harassment

Orientation programme for first year girl students

## Health awareness Programme & Anti raging Programme

Date:14/10/2015

Guest: Dr Radhika Srinath Gynaecologist

Guest: Prabhakar Reddy CI of Sirivella











# Guest lecture

Date:20/01/2015  Guest: Smt G.Siromani (convener of Anti Raging and Anti Harassment at GDC Nandyal)





Dt:.4/3/2016--Games for girl students (Musical Chair,lemmon and spoon, one minute,Rangoli)
















## Date:8/3/2016--celebrated international women's Day

Guest:Smt S.Parvathi ,Lacturer in English,GDC Nandyal

And Smt G.Siromani ,Lecturer in Zoology, GDC Nandyal.


















<u>Paper Clippings of International Women's Day on 08/03/2016</u>

## మహిళా హక్కులను సద్వినియోగం చేసుకోవాలి

శిరివెళ్ళ, మార్చి 8: మహిళలందరు తమ హక్కులను సద్వినియోగం చేసుకోవాలని జీటీఆర్ఎం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని జీటీఆర్ఎం డిగ్రీ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా అధ్యాపకులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుషులతోపాటు మహిళలు కూడా సమాన హక్కులు ఉన్నారని, ప్రతి ప్రభుత్వం మహిళలకు సమాన హక్కులు కల్పిస్తారన్నారు. అనంతరం శిరోమణి, పార్వతిలు మాట్లాడుతూ మహిళా హక్కులు, ఉద్యోగ అవకాశాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ యూసఫ్, లలిత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అధ్యాపకురాలును సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ దృశ్యం

ఆంధ్రజ్యోతి
12
ఆళ్లగడ్డ
కర్నూలు । బుధవారం 9 మార్చి 2016
ఆళ్లగడ్డ । రుద్రవరం । చాగలమర్రి । శిరివెళ్ల । ఉయ్యాలవాడ । దొర్నిపాడు

# ఘనంగా మహిళా దినోత్సవం

**ఆళ్లగడ్డ:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకులో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బ్యాంకు మేనేజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ బ్యాంకు గురించి వివరించారు. బ్యాంకు ద్వారా 9,700 మంది డిపాజిటర్ల ద్వారా రూ. 29 కోట్లు సేకరించినట్లు తెలిపారు. అలాగే 2,500 మందికి రూ. 17.10 కోట్లు అప్పులు ఇచ్చినట్లు తెలిపారు. నేటి సమాజంలో మహిళలు అభివృద్ధికి బాటలు వేస్తున్నారని అన్నారు. డాక్టర్ సత్యవతమ్మ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. ఈ సమావేశానికి ఏపీజీబీ మేనేజర్ డి.దస్తగిరి, మార్కెట్‌శాఖ మేనేజర్ మనోహర్‌రెడ్డి, వెలుగు ఏపీఎం నాగమ్మ, బ్యాంకు సిబ్బంది, అసిస్టెంట్ మేనేజర్లు ఆనంద్‌రెడ్డి, సలీమ్, జ్యోతి, దస్తగిరి, కిరణ్‌కుమార్, హుసేన్‌రెడ్డి, కనకదుర్గ, బాలదస్తగిరి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## శిరివెళ్లలో..



శిరివెళ్లలో సన్మానం అందుకున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు

మండలంలోని యర్రగుంట్ల గంగుల తిమ్మారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమాజంలో మహిళల పాత్ర, వారి విశిష్టతను ప్రిన్సిపాల్ వివరించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందుకెళ్తున్నారని అన్నారు. మహిళల హక్కులు, విద్యావకాశాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి వచ్చిన జువాలజీ అధ్యాపకురాలు శిరోమణి, ఇంగ్లీషు అధ్యాపకురాలు పార్వతిలను ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, కళాశాల అధ్యాపక బృందం శాలువ, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ ప్రసాదరావు, గణితం, కామర్స్ అధ్యాపకురాళ్లు లలిత, మెహర్‌జహాన్, కళాశాల సీనియర్ అసిస్టెంట్ రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో..

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో సద్గుణబాయి ఆధ్వర్యంలో ఎంపీపీ బాలజోజమ్మ, శిరివెళ్ల, కోటపాడు, వనికిందిన్నె తదితర గ్రామాల సర్పంచులు రత్నమ్మ, శంకుంతలమ్మ, రాజేశ్వరి, శిరివెళ్ల మూడో ఎంపీటీసీ సభ్యురాలు, తదితర మహిళా ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీపీ బాలజోజమ్మ, ప్రజా ప్రతినిధులు ఎంపీడీవో సద్గుణబాయి, కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీదేవి, ఎన్‌ఆర్‌ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ నాగలక్ష్మి తదితరులను సన్మానించారు.

## రుద్రవరంలో..

మండలంలోని మందలూరు ఎయిడెడ్ పాఠశాలలో మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మందలూరు సర్పంచ నంద్యాల గురుభారతిని ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ మహిళల సేవలు అమోఘమని అన్నారు. అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని అన్నారు. ప్రతి విభాగంలో మహిళలు రాణించటం సంతోషదాయకమని అన్నారు. కార్యక్రమంలో రామశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## ఉయ్యాలవాడలో..

మారుతున్న సమాజంలో మహిళలు సాంకేతికంగా అభివృద్ధి సాధించాలని బ్రహ్మకుమారి రమాదేవి అన్నారు. మండలంలోని హరివరంలోని ఓంశాంతి గృహంలో శివబాబా 80వ జన్మదినంతో పాటు మహిళాదినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారి రమాదేవి మాట్లాడుతూ మహిళలపై ప్రభుత్వాలు మార్పులు చేస్తున్న మాత్రాన సరిపోదని, సాంకేతికంగా మహిళలు సాధికారతను సాధించాలని స్పష్టం చేశారు. దేశంలో ప్రతి రోజు ఎక్కడో ఒక చోట మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

మహిళలతోనే దేశం సాధికారత సాధ్యమని, మహిళలు నిర్వహిస్తున్న విధుల్లో ప్రత్యేకతను చాటుకుంటున్నారని అన్నారు. పురుషులకు ఏమాత్రం తీసిపోక అభివృద్ధిలో అన్ని రంగాల్లో ముందున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ మురళి, మనోహర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, మహానందయ్య పాల్గొన్నారు.